


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 6 డిసెంబర్ 2025 5 పేజీలు




# ఎన్నికల ముసుగులో వేలం పాటలు..







**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలము లో సర్పంచ్ పదవికి వేలం పాటల జోరు ఊపందుకుంది. శుక్రవారం నామినేషన్ల కార్యక్రమం పూర్తి చేసుకున్న అనంతరం నామినేషన్ల ముసుగులో సర్పంచ్ పదవికి వేలంపాట నిర్వహించి ఆ అభ్యర్థిని నామినేషన్ వేయించి వేలం పాటలో పదవిని దక్కించుకున్న వ్యక్తికి పోటీగా వేరొక వ్యక్తిని నామినేషన్ వేయించి ఉపసంహరణ సమయంలో అతన్ని తొలగింపజేసి వేలంపాటలో దక్కించుకున్న వ్యక్తిని సర్పంచిగా ఎన్నుకోవడానికి రంగం సిద్ధం చేసుకున్నారు ఇది మొదటి విధానం అయితే... రెండో ప్రణాళిక ఎలా ఉందని తెలిస్తే అవక్కవ్వాల్సిందే ఒకవేళ అభ్యర్థి కి మరో వ్యక్తి పోటీగా నామినేషన్ వేయించి ఎన్నికల సమయంలో వేలంపాటలో పదవి దక్కించుకున్న వ్యక్తికి గ్రామస్తులంతా ఓటు వేయాలని మూకుమ్మడి నిర్ణయాన్ని గ్రామాభివృద్ధి కమిటీలు తీసుకున్నాయి. అంటే ప్రభుత్వం దృష్టిలో ఎన్నికల ద్వారానే ఎన్నుకున్నట్లుగా నాటకీయ పరిమాణాలను చోటు చేసుకునే విధంగా ఉండటం విస్మయానికి గురిచేస్తుంది. 2లో

### పంచాయతీ ఎన్నికల నిర్వహణకు

# అన్ని విధాలుగా సన్నద్ధం

### - రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. తొలి విడతగా బోధన్ డివిజన్ లోని మండలాలలో ఈ నెల 11 న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో, ఆ డివిజన్ కు చెందిన ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు బోధన్ పట్టణంలోని లయన్స్ భవన్ సమావేశ మందిరంలో శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తు గానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధ నలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకు ండా నిబం ధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని (మిగతా 2లో)





### గ్రామపంచాయతీ ఎన్నికలపై, ఏకగ్రీవాలపై

# సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా శుక్రవారం మొదటి దశలో ఏకగ్రీవ స్థానాలు, ఉప సర్పంచ్ ఎన్నికల ఫలితాల ప్రకటన ఏకగ్రీవ సర్పంచ్ , దశలవారీగా వార్డుల వారీగా ప్రత్యేక పర్యవేక్షణ సెల్ నుండి నివేదికల స్వీకరణ నామినేషన్ల పై ఇప్పటివరకు అందిన ఫిర్యాదులు , తీసుకున్న చర్యల నివేదికలు MCC ఫిర్యాదులు, పరిష్కారము బ్యాలెట్ పత్రాలు, సర్వీస్ ఓటర్లు, ఓటరు సౌక ర్యాల కేంద్రం పలు ఎజెండా అంశాలపై జిల్లాలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై సమగ్ర సమీక్ష జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ (మిగతా 2లో)

### ఈ బాధలు ఇంకెన్నాళ్లు....

# పట్టించుకునే నాధుడే లేడా?



### - కామారెడ్డి అశోక్ నగర్‌లో గల రైల్వే గేట్ పరిస్థితి

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్‌లో గల రైల్వే గేటు సుమారు రోజు లెక్కనేనన్నిసార్లు వేయడం తెరవడం జరుగుతుంది, ఎలక్ట్రిక్ వ్యవస్థ రైల్వే లైన్ డబల్ కావడంతో రైళ్ల సంఖ్య పెరిగి సమస్య తీవ్ర రూపం దాల్చింది, రైళ్లు పెరిగిన కారణంగా రైల్వే గేటు పడడం ట్రాఫిక్ జామ్ కావడం ప్రజలకు నిత్యం పెద్ద తలనొప్పిగా మారి ఉన్న అవస్థలకు (మిగతా 2లో)




## ఎన్నికల ముసుగులో వేలం పాటలు

**సూర్య వేల్పూర్**

మండలంలోని నాలుగు గ్రామాలలో 30 లక్షల పైబడి సర్పంచ్ పదవి దక్కించుకున్నట్లుగా సమాచారం. దీనివల్ల ఎలక్షన్లలో ఓట్ల ద్వారా సర్పంచ్ గా ఎన్నిక కావడానికి ప్రయత్నం చేస్తున్న యువకులకు చేదు అనుభవం ఎదురవుతుంది. గ్రామాభివృద్ధి కమిటీలకు అడ్డు చెప్పినట్లయితే గ్రామ బహిష్కరణ విధించడం పరిపాటిగా మారిందని దానివల్ల ఎవ్వరు కూడా వేలంపాటపై అభ్యంతరం చెప్పలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛని కాలరాస్తూ పదవిని వేలంపాటలు నిర్వహించి అందలమెక్కించడం ఎంతవరకు న్యాయం అనేది అధికారులు గమనించాల్సిన అవసరం ఉందని పోటీ చేయాల్సిన పలువురు అభిప్రాయ పడుతున్నారు. వీడిసి పెత్తందారి వ్యవస్థని కుకటివేళ్లతో పెకిలిస్తే కానీ ఈ సమస్యలకు పరిష్కారం దొరకదని వాపోతున్నారు.సమాజంలో డబ్బున్న వ్యక్తి పదవిని దక్కించుకొని నియంతల పాలన చేయడం ఎంతవరకు సమంజసము ఆలోచించాలని అంటున్నారు.

## గ్రామ అభివృద్ధియే మా ధ్యేయం

**సూర్య రెంజల్**



గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం మా ధ్యేయం అని సర్పంచ్ అభ్యర్థిని తిరుపతి లలిత బుజ్జి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని పలు వార్డులలో బిఆర్ ఎస్ పార్టీ బలపరిచినటువంటి సర్పంచ్ అభ్యర్థిని లలిత ప్రచారాన్ని కొనసాగించారు. గ్రామ అభివృద్ధి ధ్యేయం పనిచేయడం జరుగుతుందని, ఎల్లవేళలా గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడానికి అందుబాటులో ఉంటానన్నారు. ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపిస్తే, అభివృద్ధికి లోటు లేకుండా పని చేస్తానన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రఫిక్, రాము, మున్నూరు కాపు అధ్యక్షులు అమ్రాది శేఖర్, లోలపు సురేష్, పిల్లి రాజన్న, రెడ్డి, జావిద్, లక్ష్మణ్, మహిళలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఆదరించండి అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా.

**- విశ్రాంత ఉపాధ్యాయుడు మేకల విట్టల్**

**సూర్య బీర్కూర్**

తనపై నమ్మకం ఉంచి ఆదరిస్తే జిల్లాలోనే బీర్కూరు మండల గ్రామ పంచాయతీని అగ్రగామిగా నిలుపుతానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మేకల విట్టల్ తెలిపారు. మూడో విడత ఎన్నికలను పురస్కరించుకొని చివరి రోజు అయిన శుక్రవారం పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగిందని ఆయన తెలిపారు. స్థానిక హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కార్యకర్తలతో గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించారు. విశ్రాంతి ఉద్యోగి అయిన నేను ప్రజాసేవ ముఖ్యమని భావించి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నానని మిగిలిన నా శేష జీవితం ప్రజాసేవకే పాటుపడతానని నాకు ఉన్న అనుభవంతో గ్రామాన్ని మరియు పేద ప్రజల కోసం నా సమయాన్ని కేటాయిస్తానని సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, గ్రామ ప్రజలందరి ఆశీర్వాదంతో బీర్కూరు గ్రామాన్ని అభివృద్ధి పథంలో దూసుకు వెళ్లే విధంగా కృషి చేద్దామని ఆయన తెలిపారు. ఆయన వెంట తిలకేశ్వరి రఘు, విజయ ప్రకాష్, శశికాంత్, బసవరాజ్, సందీప్ తదితరులు ఉన్నారు.



## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం

**(మొదటి పేజీ తరువాయి)**

హితవు పలికారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సమయ పాలనను పకాగా పాటిస్తూ, అప్రమత్తతో ఎన్నికలు నిర్వహిస్తే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, పోలింగ్ మెటీరియల్‌ను జాగ్రత్తగా ఒకటికి రెండుసార్లు సరి చూసుకోవాలని, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్ల విషయంలో ప్రత్యేక జాగరూకతతో వ్యవహరి ంచాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల ఆర్.ఓలు తమ బృందంలోని ఎన్నికల సిబ్బంది అందరికీ నియమ, నిబంధనల పట్ల పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. అప్పుడే ఎక్కడ కూడా తప్పిదాలకు తావు లేకుండా సజావుగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయగల్గుతారని అన్నారు. ఉప సర్పంచ్ ఎన్నిక సందర్భంగా తగినంత కోరం ఉందా లేదా అన్నది పరిశీలించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకొని సదుపాయాలను పరిశీలించుకోవాలని, ఓటింగ్ కంపార్ట్ మెంట్, సిటింగ్ ఏర్పాట్లు తదితర వాటిని నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలన్నారు. శిక్షణా తరగతులలో సూచించిన అంశాలను ఆకళింపు చేసుకుని, విధిగా పాటించాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తులతో పాటు "నోటా" సింబల్ ను కూడా తప్పనిసరిగా సరిచూసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సజావుగా ఎన్నికల నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించి, జిల్లాకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. శిక్షణ తరగతుల్లో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఏ.సీ.పీ రామారావు, డీ.ఎల్.పీ.ఓ, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు పాల్గొన్నారు.

### గ్రామపంచాయతీ ఎన్నికలపై, ఏకగ్రీవాలపై

## సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**(మొదటి పేజీ తరువాయి)**



మినీ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మొదటి దశలో ఏకగ్రీవ సర్పంచ్, ఉప సర్పంచ్ స్థానాలు, వార్డుల వివరాలను, ప్రత్యేక పర్యవేక్షణ సెల్ నుండి అందిన నివేదికలను సమీక్షించి, ఇప్పటివరకు నామినేషన్ల పై వచ్చిన ఫిర్యాదులు, వాటిపై తీసుకున్న చర్యల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల నియమావళి (MCC) ఉల్లంఘనలకు సంబంధి ంచిన ఫిర్యాదులు 7 వచ్చాయని, అలాగే బ్యాలెట్ పత్రాలు, సర్వీస్ ఓటర్లు, ఓటరు సౌకర్యాల కేంద్రాల ఏర్పాట్లు ప్రతీ మండలంలో ఎంపిడిఓ కార్యాలయం లో ఏర్పాట్లు చేయాలని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, తదితరులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు విడతల వారీగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు ఈ సందర్భంగా ఎన్నికల పారదర్శకత, నిబంధనల అమలు, సమయానుసార చర్యలు తీసుకోవడం వంటి అంశాల పై కలెక్టర్ కీలక సూచనలు చేశారుఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, సీఈవో చందర్, rdo MD, dpo మురళీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Date: 06-12-2025

**PUBLIC NOTICE**

General Public is hereby informed that I have cancelled the General Power of Attorney dated 10-11-2023, given to my brother Mr. Syed Mujeeb Pasha to act on my behalf in respect of properties viz 1) land admeasuring Ac. 0.20 Guntas, comprising of a hou se admeasuring 499.13 Sq. yards or 417.33 Sq. meters situated in Sy. No. 59/A of Pitlam Village, Bans wada Mandal, Nizama bad District (Presently Pitlam Mandal, Kamareddy District), and 2) Plot Bearing No. 60, admeasuring Ac 0.04 Guntas or 484 Sq. yards, situated in Pitlam Village, Bans wada Mandal, Nizama bad Dist rict (presently Pitlam Mandal, Kamareddy District) and I have also addre ssed letter of cancellation of General Power of Atto rney dated 10-11-2023 to my brother Mr. Syed Mujeeb Pasha informing him about cancellation of General Power of Atto rney dated 10-11-2023, given to him in respect of above-mentioned properties. If any person or persons deal with Mr. Syed Mujeeb Pasha in the capacity of my Power of Att o rney in respect of above-mentioned properties, he/she will be doing so at his own risk and any act done by Mr. Syed Mujeeb Pasha in respect of my share in the above-mentioned properties is illegal, invalid and not binding on me.

**Syed Jaleel Pasha Subhani**
**S/o Sri Syed Mahboob Subhani,**

**గమనిక**

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటన దారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## విస్తృతంగా వాహనాల తనిఖీ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అధికారులు శుక్రవారం రోజున మండలంలో వేల్పూరు ఎక్స్ రోడ్ వద్ద పచ్చల నడుకూడా లోఫ్లయింగ్ స్క్వాడ్ బృందం వాహనాల తహసిల్దార్ శ్రీకాంత్ బృందం ముమ్మరం తనిఖీలు చేసారు.ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం రవాణా, ఓటర్ల ప్రలోభాలపై పర్యవేక్షణను మరింత పటిష్టంగా చేపట్టినట్లు అధికారులు తెలిపారు. 50 వేల రూపాయలు దాటిన నగదు తీసుకెళ్తున్న వారు తప్పనిసరిగా ఆధారాలను చూపాల్సి ఉంటుందని హెచ్చరించారు. లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మద్యం అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు, ఎటువంటి నిబంధనల ఉల్లంఘన జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి శ్రీకాంత్,, ఐకెపి సీనియర్ సి.సి.మురళి పర్యవేక్షణలో ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. ఎన్నికల సమయాల్లో ప్రజాస్వామ్య వ్యవస్థ పారదర్శకంగా సాగేందుకు చర్యలు కొనసాగుతాయని వారు సూచించారు.

### ఈ బాధలు ఇంకెన్నాళ్లు.... పట్టించుకునే నాధుడే లేడా?

**(మొదటి పేజీ తరువాయి)**

గురవుతున్నారు.అదేవిధంగా అనుకోని విధంగా ఎమర్జెన్సీ అత్యవసర పరిస్థితుల్లో పేషెంట్లకు గాని మిగతా విషయాల్లో గాని గేటు పడితే అంతే సంగతులు, పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బంది గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. కనీసం ఆర్ఓబి ని నాయకులు పట్టించుకుని ఈ సమస్యను సాల్వ్ చేయాలని అధికారంలో ఉన్న నాయకులను కోరుతున్నారు.

## ఎన్నికల అధికారి పర్యవేక్షణ

**సూర్య వేల్పూర్**



ఈరోజు వేల్పూర్ మండలంలోని ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా ఎన్నికల పరిశీలన అధికారి గౌరవ శ్యాం ప్రసాద్ లాల్ గారు వేల్పూర్ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి సూచనలు జారీ చేయడం జరిగినది. ఇందులో ఎంపీడీవో,ఎమ్మార్వో, ఎస్సై, పంచాయతీ సెక్రెటరీ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కేబుల్ చోరీ నిందుతులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.

**సూర్య మోపాల్**

మోపాల్ మండల్ మంచిప్ప జలాశయం ప్రాంతంలో కేబుల్ తీగల చోరికి పాల్పడిన ఎనిమిది మంది నిందుతులను అదుపులోకి తీసుకోని విచారిస్తున్నట్లు ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపారు. కొండేం చెరువు సమీపంలో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ నిర్మాణ పనులను ఓ కంపెనీ వారు చేపట్టారు. గత నాలుగు నెలలుగా పనులు ఆగిపోవడంతో కేబుల్ తీగలు, ఇతర వస్తువులు అక్కడే ఉంచి వాచ్మేన్ ను నియమించారు. ఇటీవల అక్కడ నుంచి కొద్దికొద్దిగా కేబుల్ తీగలు పోతుండటం గమనించి సదరు కంపెనీ సిబ్బంది బుధవారం ఠాణా లో ఫిర్యాదు చేసారు. ఈ మేరకు పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి పరశీలించారు. మంచిప్ప చెందిన కొండపల్లి కాశీరాం, కొండపల్లి శివాజీ, అలకుంట శంకర్, చెన్నూరి కుమార్, చెన్నూరి అశోక్, గాంధారి మండలానికి చెందిన చింతల రాములు, ప్రకాష్, షేక్ అబ్దుల్ నబబీలను అదుపులోకి తీసుకోని విచారిస్తునట్లు ఎస్ఎచ్వో పేర్కొన్నారు.

# సాయుధ దళాల పతాక దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్



**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి:** సాయుధ దళాల పతాక దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి చేపట్టిన ర్యాలీని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. మాజీ సైనికులు, సైనికులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం ఉద్దేశించిన సహాయ నిధికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్.సీ.సీ క్యాడెట్లు, ఆర్మీ అధికారులు, సిబ్బంది జిల్లా పాలనాధికారికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, గౌరవ వందనం సమర్పించారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో పాటు కలెక్టరేట్ లోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు సైనిక సంక్షేమ నిధికి తమవంతుగా విరాళాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం సాయుధ దళాలకు చెందిన సైనికులు తమ ప్రాణాలను లెక్క చేయకుండా కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ, రేయింబవళ్లు శ్రమిస్తున్నారని అన్నారు. వారి కృషి వల్లే మనమంతా ప్రశాంత వాతావరణంలో దైనందిన జీవనాలు వెళ్లదీస్తున్నామని అన్నారు. సైనికుల త్యాగాలను ప్రతి పౌరుడు గుర్తిస్తూ, వారి పట్ల, వారి సేవల పట్ల గౌరవభావంతో మెలగాలని, సాయుధ దళాలకు మద్దతుగా నిలువాలని పిలుపునిచ్చారు. వారి గౌరవార్థం ప్రతి ఏటా జరిపే సాయుధ దళాల పతాక దినోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని వచ్చే ఏడాది నుంచి మరింత అట్టహాసంగా నిర్వహించాలని, అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ అధికారి రవీందర్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## అగ్నివీర్ జవాన్ కు ఘన సన్మానం.



**సూర్య, నాగిరెడ్డిపేట్** మండలంలోని నాగిరెడ్డిపేట్ గ్రామానికి చెందిన మన్నె యాదయ్య, కుమారుడు మొన్నే సాయికుమార్, అగ్నివీర్ సైనికుడిగా ఉద్యోగం సాధించిన సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని రాంప్రతాప్ థియేటర్లో బీఆర్ఎస్ నాయకులు నాగిరెడ్డిపేట్ గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించారు.దేశం కోసం సరిహద్దుల్లో చేస్తున్న సేవలను గ్రామస్తులు కొనియాడారు. సన్మానించిన వారిలో ఎల్లారెడ్డి మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, రాజిరెడ్డి,, బాబురావు, రవి మల్లేశం, కుమార్ నాగభూషణం,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన జనరల్ అబ్జర్వర్

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**



గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు జీ.వీ.శ్యాంప్రసాద్ లాల్ నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా, పోచంపాడ్, వేల్పూర్, భీమ్గల్ మండలం జాగిర్యాల్, కమ్మర్పల్లి, మోర్తాడ్ గ్రామ పంచాయతీలను సందర్శించి, నామినేషన్ల స్వీకరణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. నిబంధనలకు అనుగుణంగా స్వీకరణ ప్రక్రియ జరుగుతోందా అని నిశిత పరిశీలన చేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, హెల్ప్ డెస్క్ లను పరిశీలించారు. మండల స్థాయి ఎన్నికల నిర్వహణ అధికారులతో నామినేషన్ల స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్ల సన్నద్ధతపై చర్చించి బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల మెటీరియల్ ను తనిఖీ చేశారు. టీ పోల్ యాప్ లో ఎన్నికల రిపోర్టులు అప్లోడ్ చేస్తున్న వైనాన్ని పరిశీలించారు. వేల్పూర్ లో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం పనితీరును తనిఖీ జరిపి, పలు సూచనలు చేశారు. అబ్జర్వర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## విఎల్ ఆశయాలు కొనసాగిద్దాం

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామ్రేడ్. వి ఎల్ నరసింహారెడ్డి . దినకర్మ. లక్ష్మీ గార్డెన్. దేవునిపల్లి కామారెడ్డి లో కామ్రేడ్. వి. ఎల్. నరసింహారెడ్డి ప్రముఖ న్యాయవాది. దినకర్మ ను. భారత కమ్యూనిస్టు పార్టీ. సిపిఐ కామారెడ్డి జిల్లా కమిటీ ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు. మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆర్టిసి. మున్సిపల్ వర్కర్స్ యూనియన్. హమాలి వర్కర్స్ యూనియన్ ప్రముఖ న్యాయవాదులు ఇతర వామపక్ష. బహుజన. రాజకీయ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు. పశ్య పద్మ, కామారెడ్డి జిల్లా కార్యదర్శి సిపిఐ. కార్యదర్శి. ఎల్. దశరథ్. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. పి బాలరాజ్. జిల్లా నాయకులు ఈశ్వర్ దేవయ్య మల్లేష్ హనుమాన్లు. సాయిలు ప్రవీణ్ స్వప్న. రాజమణి. ప్రముఖ న్యాయవాదులు జగన్నాథం, వెంకట్రామిరెడ్డి, శ్యాం గోపాల్ రెడ్డి,సిద్ధిరాములు.,%దీశ్రీట% రాష్ట్ర నాయకులు సిద్ధిరాములు, సాయి కృష్ణ విద్యార్థి ప్రజా సంఘ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి రోజున " శ్రీ సరస్వతి మహా క్షేత్ర " నవమ వార్షికోత్సవ వేడుకలు....

**-హాజరుకానున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి.**

**-భక్తుల కొంగు బంగారం అమ్మవారు.**

**-భారీ సంఖ్యలో దర్శించుకోనున్న భక్తులు.**

**-భక్తులకు అన్ని సౌకర్యాలతో పాటు అన్న ప్రసాద వితరణ చేయబడును.**



**సూర్య కామారెడ్డి టౌన్** కామారెడ్డి జిల్లాలో పేరుగాంచి నటువంటి అల్జీపూర్ అడ్లూరు కామారెడ్డి మున్సిపల్ పరిధిలో గల శ్రీ సరస్వతి మాక్షేత్రం దినదినాభివృద్ధి చెందుతూ నవ వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆదివారం రోజున 9వ వార్షికోత్సవం బ్రహ్మాండంగా జరగనున్నట్లు ఆలయ ధర్మకర్త విటల్ పటే ల్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా ఆలయ పూజారులు పాండే దత్తు రావు ఆదివారం ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం మొదలు హెూమం పూజలు అన్న ప్రసాద వితరణ జరుగును అని తెలియజేశారు, దాతలు పెద్ద మొత్తంలో ఆలయ వార్షికోత్సవానికి సహకరించగలరని పాటలు అయినా సేవ చేయడం కోసం ఆలయం అర్చకులు దత్తు రావు గారిని సంప్రదించాల్సిందిగా కోరడం జరిగింది , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని సేవా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొనాలని నారాయణరెడ్డి దత్త గౌడ్ మహేష్ రాములు తదితరులు కోరారు.

## అవినీతి నిరోధక శాఖ వారోత్సవాల సందర్భంగా ర్యాలీ ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం పాత కలెక్టరేట్లో గ్రౌండ్ లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.ఎస్. జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కలెక్టరేట్ మైదానం నుండి సాయి రెడ్డి పెట్రోల్ బంక్ వరకు జరుగుతుందన్నారు. అవినీతి రహిత సమాజం కోసం నినాదాలు చేస్తూ ప్రజలను భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.ఎస్ .మాట్లాడుతూ... కరప్షన్ వల్ల వచ్చే నష్టాలు, ఇబ్బందులు,ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి ర్యాలీల ద్వారా ప్రజలను అవగాహన కల్పిస్తున్నామన్నారు. యాంటి కరప్షన్ బ్యూరో ద్వారా క్యూ ఆర్ కోడ్ రిలీజ్ చేయడం జరిగిందని , క్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదులు సమాచారం అందించవచ్చని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కరప్షన్ అనేది షార్ట్ కట్ కాదు ఒక క్రైమ్ అని అలాంటివి జరిగినప్పుడు ప్రజలు స్పందించి సమాచారం అందించి అరికట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డిసిపి ( అడ్మిన్ ) బస్వా రెడ్డి,అవినీతి నిరోధక శాఖ డిఎస్పి శేఖర్ గౌడ్,ఏసీబీ అధికారులు, సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నక్కలగుట్ట తాండ లో సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఏకాగ్రీవం

**- శుభాకాంక్షలు తెలిపిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి**



**సూర్య ఇందూరు** నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం నక్కల గుట్ట తండా గ్రామ పంచాయతీ లో లకావత్ దేవి సింగ్ సర్పంచ్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్: రేకులపల్లి భూపతి రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నక్కలగుట్ట తండా గ్రామ పంచాయతీలో సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఏకగ్రీవ ఎన్నుకోవడం చాలా సంతోషకరమని, ఏకగ్రీవమైన సర్పంచ్ వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు.నక్కల గుట్ట తండాతో పాటు మూడు తండాలు ఐక్యంగా ఉండి ఏకాగ్రీవం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.గ్రామాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేస్తానని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి హామీ ఇచ్చారు.ఏకగ్రీవం

లకవత్ దేవి సింగ్ -సర్పంచ్

అంగోత్ సురేందర్ ఉపసర్పంచ్

వార్డు సభ్యులు...

శ్రీనివాస్,చాంగు భాయి,లలితా బాయి రవి,సావిత్రి,చాంగు బిల్లా లకావత్.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కంచెటి గంగాధర్,గ్రామ పెద్దలు చందర్ నాయక్,రమేష్ నాయక్,నారాయణ ముని రామ్,రవి నాయక్ సుదర్శన్ మోబి సింగ్ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థ ఎన్నికల మెటీరియల్ వార్డుల ప్రకారం విభజించిన అధికారులు.



**సూర్య, నాగిరెడ్డి పేట్** గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎన్నికలకు సంబంధించిన మెటీరియల్ వార్డుల ప్రకారం విభజించినట్లు మండల ఇంచార్జ్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రం నుండి వచ్చిన ఫామ్స్,స్టేషనరీ, మెటీరియల్ లను వార్డుల ప్రకారం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్,జూనియర్ అసిస్టెంట్ అరుణ్ కుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మల్లికార్జున్, కార్తీక్, సంతోష్ కుమార్, కిష్టయ్య,నరేష్,సంతోష్ కుమార్,రమేష్,సరేందర్, సుభాష్ రెడ్డి,శంకర్, అశోక్, రవీందర్,రాజు,వెంకట రాములు,తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఎగ్జిబిషన్ కీ వెళ్లిన ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ విద్యార్థులు

**- ప్రిన్సిపాల్ గాంధీ.**



**సూర్య ఎల్లారెడ్డి** రాష్ట్ర సైన్స్ ఎగ్జిబిషన్ 194 మోడల్ స్కూళ్లలోని విద్యార్థుల కోసం ఈసారి ప్రత్యేకంగా ఇగ్నైట్-2025 పేరిట రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ను నిర్వహిస్తున్నారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొనేందుకు ఎల్లారెడ్డి మోడల్ విద్యార్థులు వెళ్లినట్లు ప్రిన్సిపాల్ గాంధీ శుక్ర వారం తెలిపారు ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్లు లక్ష్మణ్ సింగ్, శిల్ప , ఉపా ధ్యాయులు ప్రియదర్శిని, రాజశేఖర్, బలవంతరావ్, విద్యా,రమణలు ,పాల్గొన్నారు

## అనాధ శవాలకు అంతక్రియలు నిర్వహించిన ఇందూరు యువత స్వచ్ఛంద్ద సేవ సంస్థ

**సూర్య ఇందూరు**



గత 6 రోజుల క్రితం అనారోగ్యంతో రోడ్డు పై కన్నుమూసినా ఓ అనాధ వృద్ధురాలు ఆమెకి సంబంధించిన సంబంధికులు ఎవరు లేకపోవడంతో అంతక్రియలకు సంబంధించి 4వ ఠణా పోలీస్ సిబ్బంది ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థను కోరగా శుక్రవారం సంప్రదాయ పద్ధతిలో అంతక్రియలను నిర్వహించడం జరిగిందని ఇందూరు యువత వ్యవస్థాపక అధ్యక్షులు మద్దూకూరి సాయిబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి జయదేవ్ వ్యాస్,ఇందూరు శేఖర్,దర్శనం రాజు, 4వ ఠణా పోలీస్ సిబంద్ది నాగేంద్ర పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బిజెపి పార్టీలకు షాక్..భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరిక

**సూర్య- బిక్కనూర్**

మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల వేళా ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు బిగ్ షాక్ తగిలింది. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది లింగాల రాజబాబుగౌడ్ తన 150 మంది అనుచరులతో కలిసి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం, స్థానిక అభివృద్ధి పనులకు ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీల



నాయకులు ఆయా పార్టీలను వదిలేసి అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని,కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు వంటి సంక్షేమ పథకాలు ప్రజల మద్దతును కూడగట్టడంతో పాటు, ప్రతిపక్ష పార్టీల నాయకులను ఆకర్షిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, బిక్కనూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్,ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు తాటిపాముల లింబాద్రి, నాయకులు తాటిపాముల విజయ్ కుమార్ గౌడ్, సిద్ధారెడ్డి, మహిపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, జ్ఞాన ప్రకాష్ రెడ్డి, రాకేష్, కర్నాల శీను, డప్పు రవి, తిరుపతి, క్రాంతి, గౌడ సంఘ సభ్యులు సిద్ధ గౌడ్, వెంకట్ గౌడ్, కిషన్, రాజు, నరస గౌడ్,యువజన నాయకులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లో చేరికలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని ర్యాగట్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చలిమేడ మహిపాల్, గుడిసె లింగంలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భాగ్యమ్మ గెలుపునకు కృషి చేస్తామన్నారు..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అందే మహేందర్ రెడ్డి, బోండ్ల రామచంద్రం, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దూమల సాయిలు, నీలం రెడ్డి, సత్తయ్య, గ్రామ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



ఎన్నికల విధులలో పాల్గొనె ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ లను ఉపయోగించుకోవాలని, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి చెప్పారు.శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన పత్రాలను ఆయా గ్రామాల రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. అలాగే బ్యాలెట్ పేపర్లను గ్రామాల వారీగా సిబ్బంది వేరు చేసి భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## రేణుక ఎల్లమ్మ దేవతకు మండల పూజలు నిర్వహించిన ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణంలో నూతనంగా నిర్మాణం చేసిన రేణుక ఎల్లమ్మ,ఆలయం లో అమ్మవారికి గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు శుక్రవారం ఎల్లారెడ్డి ప్రాథమిక సహకార సంఘం ఉపాధ్యక్షులు మత్తమాల ప్రశాంత్ గౌడ్, వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణం జరిగి మండల కాలం పూర్తయినందున వేద పండితులతో రేణుక మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం, ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రాథమిక సహకార సంఘం ఉపాధ్యక్షులు మత్తమాల ప్రశాంత్ గౌడ్, మాట్లాడుతూ, నూతన ఆలయంలో అమ్మవారిని, ప్రత్యేకంగా అలంకరించి, ప్రజలందరికీ క్షేమంగా చూడాలని ఆయన కోరారు. ఈ ప్రత్యేక పూజలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మాణం జరిగిన నూతన రేణుక మాత ఆలయం వద్ద గౌడ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో ప్రత్యేక పూజలు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం గౌడ సంఘం నాయకులకు శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం, బాలకిషన్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, ప్రతాప్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కిరణ్ గౌడ్, సిద్ధ గౌడ్, తదితర గౌడ కులస్తులు పాల్గొన్నారు.



## అగ్నివీర్ జవాన్లను సన్మానించిన ఎస్సై.

**- భార్గవ్ గౌడ్**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండలంలోని నాగిరెడ్డిపేట్ గ్రామానికి చెందిన మొన్నే సాయికుమార్,తాండూర్ గ్రామానికి చెందిన విక్రమ్‌లు ఇటీవలే అగ్నివీర్ సైనికుడిగా ఉద్యోగం సాధించిన సందర్భంగా శుక్రవారం నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్లో ఎస్సై భార్గవ్ గౌడ్, ఇద్దరు అగ్నివీర్ జవాన్లను సత్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఇద్దరు జవాన్లను స్ఫూర్తిగా తీసుకుని మండల యువత సైనిక దళాలు, పారామిలిటరీ దళాల్లో ఉద్యోగాలు సాధించేందుకు ప్రయత్నించాలనీ పేర్కొన్నారు. అనంతరం సైనిక ఉద్యోగాలు ఎలా పొందాలి..?ఎంపిక ప్రక్రియ ఎలా ఉంటుంది...? అనే విషయాల్లో ఎవరికైనా సందేహాలు ఉంటే నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి తమ సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.

## ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మర్యాద పూర్వకంగా కలిసిన మాజి డిసిసి అధ్యక్షులు.

**సూర్య కామారెడ్డి టౌన్**



శుక్రవారం రోజున ఏఐసీసీ తెలంగాణ ఇంఛార్జి మాజీ పార్లమెంట్ సభ్యురాలు గౌరవ మీనాక్షీ నటరాజన్ గారితో మరియూ ఏఐసీసీ సెక్రెటరీ సచిన్ సావంత్ గారితో ముఖముఖి లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ గుప్తా.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**సూర్య- బిక్కనూర్**



పరిసరాల పరిశుభ్రత తోటి అనారోగ్య సమస్యలు దూరం అవుతాయని, మండల వైద్యాధికారి దివ్య తెలిపారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడే సందర్భంగా మండలంలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రంలో పరిధిలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఇంటి ఆవరణలో నీటి నిల్వలను ఉండకుండా చూసుకోవాలని, ఆరుబయట చెత్తను పారవేయవద్దని, అనారోగ్య సమస్యలు తలెత్తుతే స్థానిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆరోగ్య సూపర్వైజర్లు రాజమణి, సువర్ణ, ఏఎన్ఎంలు, ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామంలో నామినేషన్ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాంగ్య పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేస్తూ నామినేషన్ లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం ఎంపీ ఓ సాయిలు ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల గడువు ఈరోజుతో ముగుస్తుందని అభ్యర్థులు సాయంత్రం లోపు నామినేషన్లు వేసే విధంగా చూసుకోవాలని తెలిపారు.

## జీజీ కళాశాల(స్వ.ప్ర) డిగ్రీ పరీక్షల్లో 05 మంది విద్యార్థులు డిబార్...

**సూర్య ఇందూరు**



.జీజీ కళాశాల(స్వ.ప్ర) డిగ్రీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్,బ్యాక్ లాగ్ పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి.మొత్తం 1,470 మంది విద్యార్థులకు 74 మంది గైర్హాజరయ్యారు. 1,396 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 05గురు విద్యార్థులు డిబారు అయ్యారని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డా.ఎస్.రంగరత్నం, పరీక్షల నియంత్రణ అధికారి భరత్ రాజ్, అకాడమిక్ కోఆర్డినేటర్ నహీద బేగం తెలిపారు

## ఆటో బతుకుల రాష్ట్ర సభను విజయవంతం చేయండి.

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ నియోజకవర్గ కేంద్రం లో ఆటో డ్రైవర్ల హక్కుల పరిరక్షణకు ఆటో జేఏసీ కరపత్రాలను శుక్రవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ఆటో జేఏసీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉమార్ ఖాన్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర అధ్యక్షులు మంద రవి కుమార్, నిజాంబాద్ జిల్లా అధ్యక్షుడు తగ్గేల్లి బాల రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసంద ర్భంగావారుమాట్లాడుతూ,నిజాంబాద్ జిల్లా బాన్సు వాడ నియోజక వర్గం లోని వర్ని మండలంలో ఆటో బతుకుల రాష్ట్ర సభను ఈనెల 9వ తేదీన ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు.రాష్ట్రంలోని ప్రతి ఆటో డ్రైవర్ ఈ సభను విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చా రు.కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు హామీగా ఇచ్చిన ఆటో సంక్షేమ బోర్డు, సంవత్సరానికి 12,000 ఆర్థిక సహాయం,ఇంకా పలు సంక్షేమ పథకాలు ఇంతవరకు అమలు కాలేదని ఆరోపించారు.స్థానిక ఎన్నికలకు ముందే ఈ హామీల ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేదంటే రాబోయే ఎన్నికల్లో ఆటో డ్రైవర్లు తమ సత్తాచూపుతామన్నారు. కార్యక్రమంలో భూషణ్ గౌడ్,ఆగం అన్న, తోటి గంగా రాం,మారుతి ,సాయం గౌడ్,నారా గౌడ్, చోట మియా, కరీం అలీ, శ్రీకాంత్, సాయం అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ను కలిసిన డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి.

**సూర్య బాన్సువాడరూరల్**



హైదరాబాద్లోని ఎమ్మెల్యే క్వార్టర్సో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మరియు ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ను బాన్సువాడ నియోజక వర్గం వర్ని మండలం కూని పూర్ గ్రామానికి చెందిన పిసిసి డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి రేసులో ఆయన పేరు ప్రముఖంగా పరిగణనలో ఉన్నప్పటికీ, ఇతరులకు పదవి కేటాయించిన నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.ఈ సందర్భంగా మాట్లాడిన మీనాక్షి నటరాజన్, జిల్లా విషయాలను సమగ్రంగా పరిశీలించి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారన్నారు.డాక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ,గత 25 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో క్రీయాశీలకంగా పనిచేస్తున్నాను. యూని వర్సిటీలో ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడి గా సేవలందించాను. రాష్ట్ర యువజన కాంగ్రెస్లో దశాబ్దం పాటు పనిచేశాను. ఎన్నో ఇబ్బందులు వచ్చినప్పటికీ పార్టీని ఎప్పుడూ వదల్లేదు.ఈరోజు రాష్ట్ర ఇంచార్జ్ మేడమ్ స్వయంగా పిలిచి మాట్లాడడం ఎంతో గౌరవంగా ఉందన్నారు.న్యాయం చేస్తారనే నమ్మకం కలిగింది అని తెలిపారు.కామారెడ్డి జిల్లా నాయకత్వ మార్పుల్లో ఈ భేటీ కీలకమైన సంకే తాలను ఇస్తోందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## ఆర్యవైశ్య సంఘ నాయకులను సన్మానించిన మాజి జడ్పీటీసీ.

**సూర్య, నాగిరెడ్డి పేట్**



ఎల్లారెడ్డి పట్టణంలో నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీధర్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కిషన్ గుప్తా, ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి ముత్యపు సుదర్శన గుప్తా, లను శుక్రవారం మాజీ జడ్పీటీసీ ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి వారికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి నూతనంగా ఏర్పడిన కమిటీ కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కిష్టయ్య , తదితరులు పాల్గొన్నారు.

# మండలాల వారిగా పోస్టల్ బ్యాలెట్ సెంటర్లు

**- జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి 01**

గ్రామ పంచాయితీ 2వ సాధారణ ఎన్నికలు - 2025 సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కోసం మండల వారీ ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గ్రామ పంచాయితీ 2వ సాధారణ ఎన్నికలు%- %2025 సందర్భంగా, ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసుకునే విధంగా మండల పరిధిలో ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో విడుదల చేసిన మార్గదర్శకాల సూచనల మేరకు జిల్లాలోని అన్ని మండలాల్లో ఏర్పాట్లు చేయడం జరుగుతుందనీ జిల్లా ఎన్నికల అధికారి %ఙ% జిల్లా కలెక్టర్ తెలిపారు.మండలాలవారీగా ఫెసిలిటేషన్ సెంటర్ల తేదీలు%-%స్థానాలు: ఫేజ్ %-% 1 (తేదీలు: 6, 7, 8 %ఙ% 9 డిసెంబర్ 2025)మండలాలు: భిక్కనూర్, బిబిపేట్, దోమకొండ, కమారెడ్డి, మాచారెడ్డి, పాల్వంచ,రాజంపేట, రామారెడ్డి, సదాశివనగర్, తాడ్వాయిసెంటర్లు: ఆయా %వీుణూ% కార్యాలయాలుఫేజ్ %- % 2 (తేదీలు: 9, 10, 11 %ఙ% 12 డిసెంబర్ 2025) మండలాలు: లింగంపేట్, నాగిరెడ్డిపేట్, గాంధారి, ఎల్లారెడ్డి, మహ్మద్‌నగర్, నిజాంసాగర్, పిట్లంసెంటర్లు: ఆయా ఎంపీడీవో కార్యాలయాలుఫేజ్ %-% 3 (తేదీలు: 12, 13, 14 %ఙ% 15 డిసెంబర్ 2025) మండలాలు: బిచ్కుండా, దోంగ్లీ, జుక్కల్, మద్నూర్, పెద్దకొడపగల్, బాన్స్‌వాడ, బిర్కూర్, నస్రుల్లాబాద్ సెంటర్లు: ఆయా ఎంపీడీవో కార్యాలయాలుసిబ్బంది నియామకం %ఙ% నిర్వహణ ప్రతి మండలంలోని ఫెసిలిటేషన్ సెంటర్‌లోఇద్దరు గెజిటెడ్ అధికారులు (%ఖీశీతీఎ-శఎ××% ధృవీకరణ కోసం),పర్యవేక్షణాధికారి, సహాయక



ుడు,వీడియో గ్రాఫర్ నియమి ంచాల్సిందిగా అన్ని ఎంపీడీవోలు అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "ఎన్నికల విధుల్లో పనిచేసే సిబ్బందికి సౌకర్యవంతమైన విధంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగం జరిగేలా అన్ని మండలాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయాలి" అని సీఈఓ చందర్ ను, సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ ఎన్నికలు%-%2025 నేపథ్యంలో, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసు సిబ్బంది సౌకర్యార్థం పోస్టల్ బ్యాలెట్ వినియోగం కోసం ప్రత్యేక ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందనీస్వేచ్ఛా , నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణలో పోస్టల్ బ్యాలెట్ కీలక పాత్ర పోషిస్తుందని, అర్హులైన సిబ్బంది అందరూ ఈ సౌకర్యాన్ని నియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.



## ఎంవి సుబ్బారావు క్రీడల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఎంవి సుబ్బారావు స్మారకంగా నిర్వహించిన నిజామాబాద్ అర్బన్ అంతర్ పాఠశాల క్రీడోత్సవాల మహెూత్సవ ముగింపు సమావేశం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ విజేతలైన క్రీడాకారులకు పతకాలు, ట్రోఫీలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ "పాఠశాల దశలో క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ధైర్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయి. జిల్లాలో క్రీడా సదుపాయాలను మరింత బలోపేతం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటాము. చిన్నారుల్లోని ప్రతిభ దేశ భవిష్యత్తుకు పునాదులు " అని తెలిపారు.. గతంలో కలెక్టరేట్ గ్రౌండ్ ని కమర్షియల్ టైపులో మార్చాలని చాలా ప్రయత్నాలు జరిగాయి.. వాటిని అడ్డుకొని ఈరోజు ఈ మైదానాన్ని అలా వాటిని అడ్డుకొని ఈరోజు ఈ మైదానాన్ని ఇలా ఉంచడంలో నా కృషి ఎంతో వుంది.. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో మన నిజామాబాద్ జిల్లాకు ఒక స్టేడియం కచ్చితంగా కావాలి అని అసెంబ్లీలో గలం వినిపిస్తాను అని తెలిపారు.. భవిష్యత్తులో ఈ అసోసియేషన్ వాళ్లు ఎటువంటి కార్యక్రమాలను నిర్వహించిన వారికి నా ట్రస్ట్ తరపున ఎటువంటి సహాయ సహకారలైన అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు అజ్మత్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మీసాల ప్రశాంత్, ట్రెజరర్ గంగ మురళి, బీజేపీ నాయ కులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మీనాక్షి నటరాజన్‌ను కలిసిన సీనియర్ నాయకుడు నరాల రత్నాకర్?...

**సూర్య ఇందూరు**



నరాల రత్నాకర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్?ఛార్జి మీనాక్షి నటరాజన్?ను కాంగ్రెస్? సీనియర్? నేత రత్నాకర్? హైదరాబాద్?లో మర్యాదపూర్వకంగా కలిశారు.మీనాక్షి నటరాజన్? కార్యాలయం నుంచి ఫోన్? రావడంతో ఏఐసీసీ కార్యదర్శి సచిన్? సావంత్?తో కలిసి రత్నాకర్? శుక్రవారం ఆమెను కలిశారు.ఈ సందర్భంగా జిల్లా,మీనాక్షి నటరాజన్ రాష్ట్ర రాజకీయాలపై చర్చ జరిగిందని రత్నాకర్? పేర్కొన్నారు.ఆమెతో పలు విషయాలు చర్చించడం ఆనందంగా ఉందన్నారు.



## సాలూరలో శాంతియుత ఎన్నికల కోసం పోలీసుల కవాతు

**సూర్య బోధన్**

సాలూర మండలంలో గల గ్రామపంచాయతీ తొలి విడత ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా శాంతియుతంగా సాగేందుకు సాలూర మండల కేంద్రంలో పోలీసులు భారీ కవాతు నిర్వహించారు. బోధన్ ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కవాతులో పట్టణ, రూరల్ విభాగాల పోలీసు బలగాలు పాల్గొన్నాయి. కవాతు కార్యక్రమంలో బోధన్ రూరల్ సీఐ విజయ్‌బాబు, పట్టణ సీఐ వెంకట్‌నారాయణ, రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి, ఎడపల్లి ఎస్సై రమ, రెంజల్ ఎస్సై చంద్రమోహన్ తదితర అధికారులు పాల్గొని ఎన్నికల నిర్వహణపై సూచనలు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియలో ప్రజలు ధైర్యంగా, ఎలాంటి భయం లేకుండా పాల్గోవచ్చని పోలీసులు తెలిపారు.

## నాగిరెడ్డిపేట ఇన్చార్జి ఎంపీఓ గా ప్రకాష్

**సూర్య, నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట ఇంచార్జ్ మండల పంచాయతీ అధికారిగా ప్రకాష్ పదవి బాధ్యతలు స్వీకరించినట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. నాగిరెడ్డిపేట ఎంపీఓ ప్రభాకర్ చారీ ను ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం కారణంగా జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయడంతో, ఇంచార్జ్ ఎంపీవోగా ఎల్లారెడ్డి మండలంలో ఎంపీవో గా విధులు నిర్వహిస్తున్న ప్రకాష్ కు జిల్లా అధికారులు నాగిరెడ్డిపేట ఇన్చార్జ్ ఎంపీవో గా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నాగిరెడ్డిపేట ఎంపీవో గా ప్రకాష్ పదవి బాధ్యతలు స్వీకరించారు..

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన జనరల్ అబ్జర్వర్

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**

గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు జీ.వీ.శ్యాంప్రసాద్ లాల్ నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా, పోచంపాడ్, వేల్పూర్, భీమ్గల్ మండలం జాగిర్యాల్, కమ్మర్పల్లి, మోర్తాడ్ గ్రామ పంచాయతీలను సందర్శించి, నామినేషన్ల స్వీకరణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. నిబంధనలకు అనుగుణంగా స్వీకరణ ప్రక్రియ జరుగు తోందా అని నిశిత పరిశీలన చేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, హెల్ప్ డెస్క్ లను పరిశీలించారు. మండల స్థాయి ఎన్నికల నిర్వహణ అధికారులతో నామినేషన్ల స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్ల సన్నద్ధతపై చర్చించి బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల మెటీరియల్ ను తనిఖీ చేశారు. టీ పోల్ యాప్ లో ఎన్నికల రిపోర్టులు అప్లోడ్ చేస్తున్న వైనాన్ని పరిశీలించారు.

## నామినేషన్ వేసిన అభ్యర్థికి బెదిరింపు.

**సూర్య మోపాల్**

మోపాల్ మండల్ ముదక్ పల్లి గ్రామ పంచాయతీ ఏడో వార్డుకు నామినేషన్ వేసిన అభ్యర్థి బండారి లలితను కొందరు బెదిరింపులకు గురిచేసారని స్థానిక నాయకుడు బోడ మహేందర్ భాజపా జిల్లా అధ్యక్షుడు దినేష్ కులకర్ణి సమాచారం అందించారు. ఆయన లలిత ఇంటికి వెళ్లి పోటి నుంచి తప్పు కోవద్దని, ధైర్యంగా ఉండాలని చెప్పారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వెంట మహేష్ దత్తా గౌడ్ తదితరులున్నారు.

## నక్కలగుట్ట తాండ లో సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఏకాగ్రీవం

**- శుభాకాంక్షలు తెలిపిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి**

**సూర్య ఇందూరు**

నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం నక్కల గుట్ట తండా గ్రామ పంచాయతీ లో లకావత్ దేవి సింగ్ సర్పంచ్‌గా ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు.ఈ సంద ర్భంగా నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్: రేకులపల్లి భూపతి రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నక్కలగుట్ట తండా గ్రామ పంచాయతీలో సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఏకగ్రీవ ఎన్నుకోవడం చాలా సంతోషకరమని, ఏకగ్రీవమైన సర్పంచ్ వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు.నక్కల గుట్ట తండాతో పాటు మూడు తండాలు ఐక్యంగా ఉండి ఏకాగ్రీవం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.గ్రామాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేస్తానని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి హామీ ఇచ్చారు.ఏకగ్రీవం

లకవత్ దేవి సింగ్ -సర్పంచ్

అంగోత్ సురేందర్ ఉపసర్పంచ్

వార్డు సభ్యులు...

శ్రీనివాస్,చాంగు భాయి,లలితా బాయి రవి,సావిత్రి,చాంగు బిల్లా లకావత్.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కంచెటి గంగాధర్,గ్రామ పెద్దలు చందర్ నాయక్,రమేష్ నాయక్,నారాయణ ముని రామ్,రవి నాయక్ సుదర్శన్ మోబి సింగ్ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థ ఎన్నికల మెటీరియల్ వార్డుల ప్రకారం విభజించిన అధికారులు.

**సూర్య, నాగిరెడ్డి పేట్**

గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎన్నికలకు సంబంధించిన మెటీరియల్ వార్డుల ప్రకారం విభజించినట్లు మండల ఇంచార్జ్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రం నుండి వచ్చిన ఫామ్స్,స్టేషనరీ, మెటీరియల్ లను వార్డుల ప్రకారం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్,జూనియర్ అసిస్టెంట్ అరుణ్ కుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మల్లికార్జున్, కార్తీక్, సంతోష్ కుమార్, కిష్టయ్య,నరేష్,సంతోష్ కుమార్,రమేష్,సరేందర్, సుభాష్ రెడ్డి,శంకర్, అశోక్, రవీందర్,రాజు,వెంకట రాములు,తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఎగ్జిబిషన్ కీ వెళ్లిన ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ విద్యార్థులు

**- ప్రిన్సిపాల్ గాంధీ.**

**సూర్య ఎల్లారెడ్డి**

రాష్ట్ర సైన్స్ ఎగ్జిబిషన్ 194 మోడల్ స్కూళ్లలోని విద్యార్థుల కోసం ఈసారి ప్రత్యేకంగా ఇగ్నైట్-2025 పేరిట రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొనేందుకు ఎల్లారెడ్డి మోడల్ విద్యార్థులు వెళ్లినట్లు ప్రిన్సిపాల్ గాంధీ శుక్ర వారం తెలిపారు ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్లు లక్ష్మణ్ సింగ్, శిల్ప , ఉపా ధ్యాయులు ప్రియదర్శిని, రాజశేఖర్, బలవంతరావ్, విద్యా,రమణలు ,పాల్గొన్నారు

## అనాధ శవాలకు అంతక్రియలు నిర్వహించిన ఇందూరు యువత స్వచ్ఛంద్ద సేవ సంస్థ

**సూర్య ఇందూరు**

గత 6 రోజుల క్రితం అనారోగ్యంతో రోడ్డు పై కన్నుమూసినా ఓ అనాధ వృద్ధురాలు ఆమెకి సంబంధించిన సంబంధికులు ఎవరు లేకపోవడంతో అంతక్రియలకు సంబంధించి 4వ టణా పోలీస్ సిబ్బంది ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థను కోరగా శుక్రవారం సంప్రదాయ పద్ధతిలో అంతక్రియలను నిర్వహించడం జరిగిందని ఇందూరు యువత వ్యవస్థాపక అధ్యక్షులు మద్దూకూరి సాయిబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి జయదేవ్ వ్యాస్,ఇందూరు శేఖర్,దర్శనం రాజు, 4వ టణా పోలీస్ సిబంద్ది నాగేంద్ర పాల్గొన్నారు.